ప్రశంసా పత్రాలు అందజేత



ప్రశంసా పత్రాలు అందుకున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

జియాగూడ: 12వ తేదీ నుంచి తమిళనాడులో ప్రారంభం కానున్న 2వ ఖేలో ఇండియా ఉమెన్ లీగ్ త్త్వెకాండో చాంపియన్‌షిప్ పోటీలకు జియాగూడ గౌతమ్ మోడల్ స్కూల్ విద్యార్థులు డి.కావ్య, సురభి ఎంపిక కావడం అభినందనీయమని ప్రిన్సిపాల్ అమర్నాథ్ శక్మ అన్నారు. సోమవారం విద్యార్థులు, ఉపాధ్యాయులు, త్త్వెకాండో శిక్షకుడు ముఖేష్ యోగిని సన్మానించారు. అంతకు ముందు ఎడ్యుఫీడ్ ఫౌండేషన్ సెక్రెటరీ, డైరెక్టర్ భాస్కర్ భట్ల కృష్ణమోహన్ సారథ్యంలో 30 మంది ఉపాధ్యాయులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ రాజు, గైడేన్కర్, కరస్పాండెంట్ ఉమేష్ ఓట్కర్, కోశాధికారులు సురేష్ యాదవ్, తులసి రాంసింగ్, కౌన్సిల్ మెంబర్ హరిదాస్ పాల్గొన్నారు.

ఇందిరమ్మ రాజ్యంలోనే ప్రజా సంక్షేమం



అనిల్‌కుమాయాదవ్‌ను సత్కరిస్తున్న ధన్‌రాజ్, సతీష్‌కుమార్

అఫ్జల్‌గంజ్: ఇందిరమ్మ రాజ్యంలోనే ప్రజల సంక్షేమం పుష్కలంగా ఉంటుందని రాజ్యసభ సభ్యుడు ఎం.అనిల్‌కుమార్ యాదవ్ పేర్కొన్నారు. సోమవారం అనిల్‌కుమార్ యాదవ్‌ను గోషామహల్ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ నాయకులు ధన్‌రాజ్, సతీష్‌కుమార్, మేడికోన కుమార్ కలిసి ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జరిగిన సమావేశంలో అనిల్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ..రాష్ట్రాన్ని దేశంలోనే ప్రతి రంగంలో నెంబర్: 1 స్థానంలో ఉంచేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.

అభినందనలు



చార్మినార్: తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన జి. నిరంజన్‌ను గ్రేటర్ కాంగ్రెస్ కమిటీ ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు కాశమోని శ్యామ్ రావు ముదిరాజ్ మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ పార్టీ అభివృద్ధికి ఎనలేని సేవలు అందజేసిన జి.నిరంజన్‌కు చైర్మన్ బాధ్యతలు అప్పగించడం పట్ల సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు.

నేడు పాతబస్తీలో పూజలు

చార్మినార్: తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ మంగళవారం ఉదయం పాతబస్తీలోని ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. ఉదయం 10:30 గంటలకు చార్మినార్ భాగ్యలక్ష్మి ఆలయాన్ని సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. అనంతరం ఉదయం 11 గంటలకు హరిబౌలిలోని అక్కన మాదన్న ఆలయాన్ని సందర్శించి పూజలు నిర్వహించనున్నారు. పాతబస్తీలో పూజలు ముగించిన అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు నాంపల్లిలోని యూసుఫేన్ బాబా దర్గాను సందర్శించనున్నారు.

నృత్య రూపకల్పనకు అవగాహన అవసరం



భాగవతుల సేతురాంను సన్మానిస్తున్న సంస్థ ప్రతినిధులు

సుల్తాన్‌బజార్: శాస్త్రీయ నాట్యంలో నృత్య రూపకల్పనపై పరిపూర్ణ అవగాహన అవసరమని ప్రముఖ నాట్య గురువు డాక్టర్ భాగవతుల సేతురామ్ అన్నారు. శ్రీకృష్ణ దేవారాయ భాషా నిలయంలో భాగవతుల సేతురాం నా నాట్య ప్రస్థానంలో నృత్య రూపకల్పన అంశంపై ప్రదర్శన సహిత సోదాహరణంగా ప్రసంగించారు. తాను నృత్య రూపకల్పన నృత్యంతో మేళవింపు చేసుకునే విధానం వివరించారు. అభినయ దర్పణ ఆర్ట్స్ అకాడమీ నిర్వహణలో జరిగిన కార్యక్రమంలో అతిథులుగా నాట్య గురువులు ప్రసన్న రాణి, యశోద ఠాకూర్, నిర్మల ప్రభాకర్ పాల్గొన్నారు. వోలేటి రేఖ పర్యవేక్షణ చేయగా సంస్థ డైరెక్టర్ ఓలేటి రంగమణ స్వాగతం పలికారు.



ఆసిఫ్‌నగర్ శంకర్‌నగర్‌లో..



గోల్కొండ రిసాల బజార్‌లో..



మహేష్‌నగర్‌లో..



కార్వాన్ టప్పమైసమ్మ ఆలయంలో..

దండాలయ్యా.. ఉండ్రాళ్లయ్యా..



హనుమాన్‌గంజ్ విఘ్నేశ్వర యూత్ అసోసియేషన్‌లో..

వినాయక నవరాత్రి ఉత్సవాలు అబిడ్స్, చార్మినార్, మెహిదీపట్నం జోన్ల పరిధిలోని అన్ని ప్రాంతాల్లో వైభవంగా కొనసాగుతున్నాయి. సోమవారం బస్తీలు, కాలనీల్లోని మండపాల వద్ద విఘ్నేశ్వరుడికి ఇష్టమైన ఉండ్రాళ్ల పాయసాన్ని నైవేద్యంగా సమర్పించారు. పలు ప్రాంతాల్లో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు గణనాథుడికి దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.

– అబిడ్స్, చార్మినార్, మెహిదీపట్నం జోన్ల బృందం



కార్వాన్ హనుమాన్ స్ట్రీట్‌లో..



ఉప్పుగూడలో..



లాల్‌దర్వాజాలో..



ఫ్యూచర్ ఫౌండేషన్ సొసైటీ ఆధ్వర్యంలో..



నిమజ్జనానికి తరలిస్తున్న టీపీసీసీ ఓబీసీ సెల్ ప్రధాన కార్యదర్శి పోల్కం శ్రీనివాస్



బేగంబజార్‌లో.. కాంగ్రెస్ నాయకులు పప్పు మాత్రే, ప్రేమ్ తదితరులు



నవభారత్ సంఘంలో.. మదిర సత్యనారాయణ



బెరూన్ గౌలిపురా గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో..



వందన అసోసియేషన్ ఆధ్వర్యంలో..



మట్టి గణపతిని నిమజ్జనానికి తరలిస్తున్న చిన్నారులు



కిషన్‌గంజ్‌లో..



టీం మహంకాళేశ్వర ఆధ్వర్యంలో..



జాంబాగ్‌లో..కాంగ్రెస్ నాయకుడు ధన్‌రాజ్ తదితరులు



సిఖ్ గల్లీలో.. బీఆర్ఎస్ నాయకుడు ఆనంద్‌కుమార్ గౌడ్ నరేందర్ యాదవ్ తదితరులు

ఉత్సాహంగా గ్రాండ్ పేరెంట్స్ డే

గోల్కొండ: విద్యార్థుల జీవితంలో గ్రాండ్ పేరెంట్స్ పాత్ర ప్రముఖమైనదని రవీంద్ర భారతీ పాఠశాలల మెహిదీపట్నం జోన్ డీన్ ప్రియామనీష్ అన్నారు. సోమవారం పాఠశాలలో గ్రాండ్ పేరెంట్స్ డే ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు తమ తమ తాతయ్య, నానమ్మలతో కలిసి వచ్చారు. ఈ సందర్భంగా వారు ఫ్యాన్సీ డ్రెస్‌లతో అందరిని అలరించారు. అనంతరం చిన్నారులు తమ తాతయ్య, నానమ్మ, అమ్మలను అనుసరిస్తూ ఆడిపాడి అందరిని అలరించారు. ప్రిన్సిపల్ సుశీల, మధు తదితరులున్నారు.

సంతోష్‌నగర్ రవీంద్రభారతిలో..

సంతోష్‌నగర్: సంతోష్‌నగర్‌లోని రవీంద్ర భారతి పాఠశాలలో సోమవారం గ్రాండ్ పేరెంట్స్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల డీన్ కుముదవెల్లి, ప్రధానోపాధ్యాయురాలు రుబీనాలు మాట్లాడుతూ..ప్రస్తుత సమాజంలో ఉమ్మడి కుటుంబ వ్యవస్థ అనేది బలంగా ఉండటానికి పిల్లలకు సామాజిక, నైతిక, బంధుత్వ విలువలను తెలియజేయాలన్నారు.



ఆడిపాడుతున్న చిన్నారులు



సంతోష్‌నగర్‌లో..

వినాయక మండపాలను సందర్శించిన ఇన్‌స్పెక్టర్



గౌలిపురా: భవానీనగర్ స్టేషన్ పరిధిలోని వినాయక మండపాలను సోమవారం ఇన్‌స్పెక్టర్ ఎం.బాలస్వామి ఆధ్వర్యంలో ఎస్సైలు, సిబ్బంది సందర్శించారు. మండపాల నిర్వాహకులకు తగిన సూచనలు, సలహాలు చేశారు. మండపాల వద్ద నిర్వాహకులకు ఎలాంటి సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఉత్సవాలను ప్రశాంతంగా జరిగేందుకు పోలీసులకు ఉత్సవాల నిర్వాహకులు పూర్తిగా సహాయ సహకారాలు అందించాలన్నారు.

పారిశుద్ధ్య సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

యాకుత్‌పురా: పారిశుద్ధ్య సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ మేరాజ్ సూచించారు. జీహెచ్ఎంసీ చార్మినార్ జోన్ సంతోష్‌నగర్ సర్కిల్-07 పారిశుద్ధ్య కార్మికులకు మంజూరు చేసిన 50 చెత్త తరలించే రిక్షాలను సోమవారం తలాబ్ కట్టా షాజహాన్ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన రెయిన్‌బజార్ కార్పొరేటర్ మహ్మద్ వసీవుద్దీన్, డీసీ శైలజాతో కలిసి అందజేశారు. ఆయన మాట్లాడుతూ..బస్తీల్లో పారిశుద్ధ్య సమస్యలు తలెత్తకుండా ఇంటింటికీ చెత్త సేకరించేందుకు ప్రభుత్వం ప్రత్యేక రిక్షాలు కేటాయించిదన్నారు.



అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలి

గోల్కొండ: అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయాలని ఎమ్మెల్యే కౌసర్ మోహియుద్దీన్ అన్నారు. సోమవారం ఆయన నానల్‌నగర్, టోలిచౌకీ డివిజన్‌లలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన పలు షాపులు, హోటల్స్‌లో ఐదు రోజులుగా వరద నీరు నిలిచి ఉండడం చూసి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వర్షాకాలంలో టోలిచౌకీ, నానల్‌నగర్, గోల్కొండ, లంగర్‌హౌస్ తదితర ప్రాంతాల్లోని లోతట్టు ప్రాంతాల్లో భారీగా వరద నీరు చేరిందన్నారు. టోలిచౌకీ, ఎండి లైన్స్ తదితర ప్రాంతాల్లో జరుగుతున్న ఎస్‌పీ-2 పైప్‌లైన్ పనులను వెంటనే పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. నానల్‌నగర్ కార్పొరేటర్ మహ్మద్‌నసీరుద్దీన్, మజ్లిస్ నాయకులు హారూన్‌ఫారన్ తదితరులున్నారు.



పైప్‌లైన్ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కౌసర్

అలరించిన 'నృత్య సంధ్య'

గన్‌ఫౌండ్రీ: సమ్రిద్ధి స్కూల్ ఆఫ్ డ్యాన్స్ 8వ వార్షికోత్సవ వేడుకలను సోమవారం కింగ్‌కోఠిలోని భారతీయ విద్యాభవన్‌లో ఘనంగా నిర్వహించారు. 'నృత్య సంధ్య' పేరిట నిర్వహించిన ఈ కార్యక్రమంలో చిన్నారుల సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ప్రముఖ విద్యావేత్త ఇ.సుమన్ మాట్లాడుతూ..పాఠశాల స్థాయి నుంచే చిన్నారులకు నృత్య ప్రదర్శనలను నేర్పించాలని సూచించారు. సీనియర్ సైకాలజిస్ట్ లక్ష్మీప్రభా, శ్రీసాయి నటరాజ అకాడమీ వ్యవస్థాపకురాలు డాక్టర్ పి.రమాదేవి పాల్గొన్నారు.



చదువు ఒత్తిడి భరించలేక..

● ఇంట్లో నుంచి పారిపోయిన విద్యార్థి

నాంపల్లి: చదువు పేరిట తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయుల ఒత్తిడి తట్టుకోలేక ఓ విద్యార్థి ఇంటి నుంచి పారిపోయారు. ఎక్కడికి వెళ్లాలో తెలియక చివరకు లక్డీకాపూల్ రైల్వే స్టేషన్‌లో తచ్చాడుతూ కనిపించారు. విధి నిర్వాహణలో ఉన్న ఆర్‌పీఎఫ్ పోలీసులు అతడిని విచారించగా అసలు విషయం బయటపడింది. హఫీజ్‌పేటకు చెందిన నవీన్ కుమార్ ఎస్.లక్షిత్(13) 8వ తరగతి చదువుతున్నారు. చదువు పేరుతో చిత్రహింసలకు గురిచేస్తున్నారని పోలీసులకు వివరించారు. దీంతో పోలీసులు అతడిని హైదరాబాద్ ఆర్‌పీఎఫ్ పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లారు. చైల్డ్ హెల్ప్ అధికారులతో కౌన్సిలింగ్ ఇచ్చి తిరిగి తల్లిదండ్రుల చెంతకు చేర్చారు.

కాళోజీని ఆదర్శంగా తీసుకోవాలి



ఠాకూర్ అనిత దేవికి జ్ఞాపికను అందజేస్తున్న రాజ్‌నారాయణ ముదిరాజ్

జియాగూడ: కాళోజీ నారాయణరావును నేటి విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ అధ్యక్షుడు డాక్టర్ రాజ్‌నారాయణ ముదిరాజ్ అన్నారు. జియాగూడలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల హుస్సేని ఆలంలో తెలంగాణ భాషా దినోత్సవం పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా తెలుగు భాషా సీనియర్ ఉపాధ్యాయురాలు ఠాకూర్ అనితా దేవికి తెలుగు భాషా శిరోమణి అవార్డును జ్ఞాపికతో డాక్టర్ రాజ్‌నారాయణ ముదిరాజ్ ఘనంగా సన్మానించారు. ప్రధానాపాధ్యాయుడు మహ్మద్ ముజీముద్దీన్, డాక్టర్ గణేష్ సింగ్, పాఠశాల ఉపాధ్యాయులు సాహేరా అంజుమ్, షమీం సుల్తానా, ఎం.అమీనా, సయ్యదా అస్రా పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న ఆచార్య వై.రెడ్డి శ్యామల

కాళోజీకి ఘన నివాళి

నాంపల్లి: పద్మభూషణ్ కాళోజీ నారాయణ రావు జయంతి వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. బాచుపల్లి ప్రాంగణంలో భాషాభివృద్ధి పీఠం పీఠాధిపతి ఆచార్య వై.రెడ్డి శ్యామల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రధాన వక్తగా తెలుగు శాఖ అధ్యాపకులు డాక్టర్ నోరి రాజేశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన చిత్రపటానికి నివాళులర్పించి ప్రసంగించారు. బోధన, బోధనేతర సిబ్బంది. విద్యార్థులు పాల్గొన్నారు.